తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
05 నవంబర్ 2024
పేజీలు : 08

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

◆ కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ. 29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్ల నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షల వ్యయం తో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతి కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్షంగా నిరంతరం శ్రామిస్తానన్నారు . నూతనంగా నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంతో ప్రజల కు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కె వి ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతి రాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఏఈ శివలాల్ , ఇరిగేషన్ ఏఈ వెంకటస్వామి, ఎస్ కె సాబీర్ పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్ చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, అన్వర్ పాషా, కోళ్ల పద్మ, కూచిపూడి జగన్, కల్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, రత్నకుమారి, బలరాం నాయక్, అర్జునరావు,యాసరపు నర్సింహా రావు, మాచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జవాన్‌కు అంతిమ వీడ్కోలు

- మృతదేహంపై జాతీయ జెండా కప్పిన జవాన్లు
- పెద్దఎత్తున తరలివచ్చిన జనం



భద్రాచలం (జనం సాక్షి): ఏనుగుల దాడిలో అస్సాం రాష్ట్రంలోని ఆర్మీ క్యాంపు పరిసరాల్లో మృతి చెందిన జవాన్ కొంగా సాయి చందర్ రావు అంతి వీడ్కోలు అధికార లాంఛనాలతో మంగళవారం భద్రాచలంలో జరిగింది. మృతదేహాన్ని అస్సాం నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు తరలించిన ఆర్మీ అధికారులు అక్కడ్నుంచి అంబులెన్స్లో స్వగ్రామమైన భద్రాచలంకు తీసుకొచ్చారు. తొలూత అస్సాంలో మృతదేహానికి నివాళ్లు అర్పించిన ఆర్మి సిబ్బంది లాంఛనంగా విమానం వరకు విడ్కోలు పలికారు. అనంతరం హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో వద్ద సైతం ఆర్మీ సిబ్బంది మృతదేహానికి నివాళ్లుర్పించి పుష్పాంజలి ఘటించారు. సాయిచందర్ మృతదేహం భద్రాచలం చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు, బంధుమిత్రులు తండోపతండాలుగా తరలివచ్చి సంతాపం ప్రకటించారు. అస్సాం, హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాల నుండి కూడా వివిధ హొదాల్లో విధులు నిర్వహించే ఆర్మీ జవాన్లు భద్రాచలం చేరుకుని ఆర్మీ వస్త్రధారణతో అంతి వందన సమర్పించి మృత దేహంపై జాతీయ జెండాను కప్పారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న సిఎస్ఐ చర్చీ బరియల్ మిగతా 2లో..

# జనం సాక్షి ఎఫెక్ట్..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కంటా షురూ

## కొనుగోలు ప్రారంభంతో ఆనందోత్సహంలో రైతులు



నిడమనూరు (జనం సాక్షి) మండల పరిధిలోని ఊట్కూరు, మారుపాక గ్రామాల్లోని ఏర్పాటుచేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం కాంటాలు ప్రారంభించారు. అక్టోబర్ 03 తేదీన ఆదివారం రోజు" కేంద్రాలు ప్రారంభించారు కాంటాలు మరిచారు"అనే శీర్షిక జనం సాక్షి జిల్లా సంచికలో ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు ప్రారంభం కావడంతో రైతులు ఆనందోత్సహన్ని వ్యక్తం చేశారు. ఎల్లప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతున్న జనం సాక్షి దినపత్రికకు అభినందనలు తెలియజేశారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర రూ 500 బోనస్ పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు నందికొండ మట్టారెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయ్, సురుగురు శేఖర్, కొమరం మహేష్, చిత్రం శంకర్ మొగులయ్య, ఐకెపి అధికారులు వెంకటమ్మ, బాలు నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ సి బి కి దొరికిన పంచాయతీ కార్యదర్శి

**లక్ష్మీదేవి పల్లి, నవంబర్ 05 (జనం సాక్షి):**

మండలం లోని రేగళ్ల పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య లంచం తీసుకుంటుండగా ఏ సి బి అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఒక ఇంటి విషయం అనుమతి కోసం 18,000 డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య బాధితుడు భూక్యా లక్ష్మణ్ నుండి డబ్బులు తీసు కుంటుండగా ఏ సి బి అధికారులు పట్టుకొని విచారిస్తున్నారు.

# కొనుగోళ్లలో దగాపై రైతన్న కన్నెర్ర



◆ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్కు తాళాలు
◆ కాంటాలను అడ్డుకున్న రైతులు
◆ ప్రైవేటు విక్రయాలు 5,200 మెట్రిక్ టన్నలు
◆ సీసీఐ కొన్నది 178 మెట్రిక్ టన్నులు
◆ పత్తి కొనుగోళ్లలో దళారుల దందా
◆ చేతులేత్తేసిన సిసిఐ : బాగం హేమంతరావు

ఖమ్మం, (జనం సాక్షి ) : పత్తి కొనుగోళ్లపై రైతులు కన్నెర్ర చేశారు. కనీస మద్దతు ధర క్వింటా రూ. 7,521 ఉండగా ఐదువేలకు మించి కొనుగోలు చేయకపోవడంతో కడుపు మండిన రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పత్తి మార్కెట్లో ధర్నా నిర్వహించారు. తొలుత పత్తి మార్కెట్లోకి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. గేటు ముందు భారీ ధర్నా నిర్వహించారు. తర్వాత మార్కెట్లోకి పెద్ద సంఖ్యలో వెళ్లిన కార్యకర్తలు, నాయకులు పత్తి కాంటాలను అడ్డుకున్నారు. సిపిఐ రైతు సంఘం నాయకులు ఏ రైతును పలకరించినా కన్నీటి పర్యంతం అవుతూ తమ వ్యధను వివరించారు. మిగతా 2లో..

# కొనుగోళ్లలో దగాపై రైతన్న కన్నెర్ర





ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదని, అనేక వ్యయ ప్రయసాలకొచ్చి పత్తిని మార్కెట్కు తీసుకు వస్తే అడ్డంగా అడుగుతున్నారని వాపోయారు. క్వింటా ఐదు వేలకు మించి కొనుగోలు చేయడం లేదని తెలిపారు. మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి ఇంత వరకు ఒక్క రోజు కూడా మద్దతు ధర రూ.7,521 క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయలేదని రైతులు తెలిపారు. రైతులు, సిపిఐ కార్యకర్తలు కాంటాలను నిలిపివేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. వ్యవసాయ మార్కెట్లో కార్యకలాపాలు స్తంభించాయి.

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా :బాగం

పత్తి కొనుగోళ్లలో దళారుల దందా రైతులను తీవ్ర నష్టాలకు, కష్టాలకు గురి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తి మార్కెట్లో ఆందోళన చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారుల చేతిలో వ్యవసాయ మార్కెట్ బంధీ అయిందని సిసిఐ కీలు బొమ్మగా మారిందన్నారు. ఖమ్మం మార్కెట్లో ఇప్పటి వరకు ప్రైవేటు వ్యాపారులు 5,200 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే సిసిఐ కొనుగోలు చేసింది కేవలం 178 మెట్రిక్ టన్నులు మాత్రమేనని హేమంతరావు తెలిపారు. పత్తి ఎక్కువగా పండించే ప్రాంతాలలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో 199700 ఎకరాలలో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేశారని అతివృష్టి, అననుకూల వాతావరణ పరిస్థితులలో దిగుబడులు కనిష్ట స్థాయికి పడిపోయి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైందని, పత్తిని మార్కెటు తెస్తే క్వింటా నాలుగైదు వేల నుంచి కొనుగోలు చేయడం లేదని హేమంతరావు తెలిపారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక క్వింటా కూడా ఏడువేల రూపాయలకు మించి కొనుగోలు చేయలేదంటే రైతాంగం పట్ల ప్రభుత్వ వైఖరి అవగతమవుతుందన్నారు. సిసిఐలో దళారుల హవా కొనసాగుతుందని రైతుల వద్ద పత్తి కొనేందుకు కొర్రీలు పెడుతున్న సిసిఐ దళారుల వద్ద నుంచి కొనేందుకు ఎటువంటి పేచీలు పెట్టడం లేదన్నారు. పత్తి పండించే ప్రాంతాలలో సిసిఐ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం మార్కెట్ లో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పత్తి కొనుగోళ్లను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.

జెసి హామీతో ఆందోళన విరమణ:

పత్తికి గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇవ్వడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు ఆందోళన విరమించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెంచుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి రైతుల సమస్యలను వివరించారు. సిఐ దామాల రమేష్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, నాయకులు అడపా రామకోటయ్య, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి, రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వీరభద్రం, కూచిపూడి రవి, ఎసు, మల్లికార్జున్, శంకర్రావు, ఏనుగు గాంధీ, రామకృష్ణ, సాంబశివరెడ్డి, శశిధర్, శ్రావణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## జవాన్‌కు అంతిమ వీడ్కోలు

గ్రౌండ్ క్రైస్తవ సాంప్రదాయ పద్ధతుల్లో ఖననం చేశారు. ఈ సందర్భంగా ఇంటి నుండి బస్టాండ్ బరియల్ గ్రౌండ్ వరకు అంతియాత్ర ఘనంగా సాగింది. మృతదేహాన్ని ఖననం చేసే క్రమంలో అప్పటికే కప్పి ఉంచిన జాతీయ జెండాను గౌరవంగా తొలగించిన జవాన్లు సాయి



చందర్ రావు భార్యకు దానిని అప్పగించారు. ఆమె జెండాను అందుకుని గుండెలకు హత్తుకుని రోదిస్తున్న తీరును చూసిన కుటుంబీకులు, బంధుమిత్రులు, స్థానికులు బోరున విలపించారు. దేశరక్షణ సేవలో ఉన్న చందర్ రావు తన కుటుంబానికి జాతీయ జెండాను అందించి వెళ్లిపోయారని కన్నీరు మున్నీరయ్యారు. విధుల్లో నిబంద్ధత గల జవాన్ గా పేరున్న అతను అందరితో కలివిడిగా, స్నేహ పూర్వకంగా మెలిగే వాడని, మానవసంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే జవాన్ చిన్న వయస్సులోనే కాలం చేయడం బాధాకరమని, ఆ కుటుంబానికి తీరనిలోటని అస్సాం ఆర్మీ క్యాంపు నుండి వచ్చిన జవాన్ రెహమాన్ తో పాటు పలువురు జవాన్లు అన్నారు. అతనితో ఉన్న సాన్నిహిత్య సంబంధంతో అస్సాం నుండి కూడా ఆర్మీ కుటుంబాలు తరలివచ్చాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉంది. జావాన్ మృతి వార్త తెలుసుకున్న భద్రాచలం సీఐ సంజీవరావుతో పాటు ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అంతిమ వీడ్కోలులో పాల్గొన్నారు.




## ఉత్సాహంగా టిఇఇ 1104 యూనియన్ జెన్కో నూతన కమిటీ ఎన్నిక

పాల్వంచ, నవంబర్ 5 (జనంసాక్షి) :
టిఇఇ 1104 యూనియన్ జెన్కో నూతన కమిటీ ఎన్నిక మంగళవారం ఉత్సాహంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు వేమునూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి సాయిబాబు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కాగా ఎన్నికలలో రాష్ట్ర నములమూలల్లో విస్తరించిన కెటిపిఎస్ 7వ దశ, 56 దశలు ఇతర ప్రాంతాల జెన్కో ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కాగా అధ్యక్షుడిగా కోటేశ్వరావు, కార్యదర్శిగా వి దుర్గ అశోక్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు జెన్కోలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై శ్రమించాలని రాష్ట్ర నాయకులు సూచించారు. ఎన్నికైన నాయకుల మాట్లాడుతూ యూనియన్ బలోపేతమే లక్ష్యంగా కృషిచేస్తామని ఇపిఎఫ్, జిపిఎఫ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి భక్తులు సహకరించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): శబరిమల సమీపంలోని నారాయణ తోడు దగ్గర అయ్యప్ప భక్తుల కొరకు నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణంనకు భక్తులు సహాయ సహకారం అందించాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ అన్నారు.మంగళవారం సూర్యాపేటలోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.వివిధ రాష్ట్రాల నుండి వచ్చే అయ్యప్ప స్వామి భక్తులు సేద తీరేలా గదులు, నిత్యన్నదానం చేపట్టి భక్తుల ఆకలి తీర్చాలని ఉద్దేశంతోనే సొంత భవనం నిర్మిస్తున్నామని అన్నారు. ఈ భవన నిర్మాణంనకు ఆర్థికంగా సహకారం అందించిన దాతల పేర్లు శిలాఫలకంపై రాయనున్నట్లు చెప్పారు.సూర్యాపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయం శబరిమల దేవాలయంను పోలి ఉందని, భక్తులు సహకారం అందించినట్లయితే శబరిమలలో పనిచేసిన పది మంది పూర్వ మెల్ శాంత్ లతో అయ్యప్ప మహాసంఘం పూజ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని దేవాలయం కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యదర్శి బేతి తిరుమల రావు, కో ఆర్డినేటర్ రాచర్ల రమేష్, మాజీ కార్యదర్శి శంకర్ చౌదరి, కార్యదర్శి భాస్కరచారి, జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, కోశాధికారి నరేష్, సహాయ కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, నవీన్, మొరిశెట్టి సత్యనారాయణ, దేవాలయం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీను, సిద్ధప్ప, రాజశేఖర్, మాలి లింగారెడ్డి, సుంకాని శ్రీనివాస్, తన్నీర్ వాసుదేవ్, బాలాజీ, కడారి వెంకన్న, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే చిరుమర్తి లింగయ్య కు లేదు

### యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్



రామన్నపేట, నవంబర్ 5 (జనంసాక్షి):
భువనగిరి పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు లేదని తాను ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల నవీన్ కుమార్ హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపిస్తే పిచ్చి లేసిన లెక్క అడ్డు అదుపు లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏమాత్రం అభివృద్ధి చేయకుండా, బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయి సొమ్ము చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి పథంలో నడుస్తుందని, ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.తన నోరు అదుపులో పెట్టుకోకపోతే నకిరేకల్ నియోజకవర్గం తోపాటు భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ ఆస్తిత్వాన్ని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి..

## ఘనంగా దాశరథి వర్ధంతి వేడుకలు..



తుంగతుర్తి నవంబర్ 5 (జనంసాక్షి)
నా తెలంగాణ కోటి రతనాల వీణ. అని గలవెత్తి తెలంగాణ అస్తిత్వాన్ని ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ మేరకు మాట్లాడుతూ , తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు దాశరథి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అవసరాన్ని ప్రజల్లో రేకెతించిన స్ఫూర్తి దాత దాశరథి గారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేసి వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేద్దామని అన్నారు.. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ నాయకులు గుండగానీ రాములుగౌడ్.గునిగంటి సంతోష్ గుండగానీ దుర్గయ్య. గోపగాని శ్రీనివాస్.ఉప్పుల నాగమల్లు బొంకూరి మల్లేష్..సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంజియూ రిజిస్ట్రార్ గా ఆచార్య అల్వాల రవి



నల్గొండటౌన్,నవంబర్ 05(జనంసాక్షి)
మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు ఆచార్య ఆలువాల రవికి పూర్తి బాధ్యతల రిజిస్ట్రార్ గా నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఖాజా ఉత్తర్వులు జరిచేసారు. ఈ సందర్భంగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి అంకితభావంతో పనిచేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మొట్టమొదటిసారి ఎంజియూ అధ్యాపకునికి అవకాశం రావడం, ఆది నుండి పాలన వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించడం, సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న దృష్ట్యా మరింత బాధ్యతగా ముందుకు సాగాలని సూచించారు. నల్లగొండ జిల్లా వాస్తవ్యులు అయిన ఆచార్య అల్వాల రవి, నిరుపేద కుటుంబం నుండి వచ్చి అక్షరాన్ని ఆలంబనగా చేసుకొని తను తాను మలుచుకుంటూ ఆచార్యుడిగా ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం. సర్వేల్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యనభ్యసించి, అటు పిమ్మట ఎన్జీ కళాశాల నల్లగొండలో పట్టబద్రుడై, ఎంబీఏ మరియు పిహెచ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఎంజియూలో నియామకం తర్వాత కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఆడిట్ సెల్ డైరెక్టర్ గా, మరియు ఉపకులపతి యొక్క ప్రత్యేక అధికారిగా, ఇంచార్జ్ రిజిస్ట్రార్ ప్రస్తుతం సేవలందిస్తున్నారు. ఆచార్య అల్వాల రవి యొక్క పర్యవేక్షణలో నలుగురు పీహెచ్డీ పూర్తి చేశారు. ఆన్లైన్ పేమెంట్ విధానంపై రవి ఒక పేటెంట్ హక్కును కలిగి ఉన్నారు. ఆచార్య రవి ఇప్పటివరకు ఆరు పుస్తకాలు రచించి, నాలుగింటికి సంపాదకత్వ%వా%, 20 కు పైగా సిద్ధాంత పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ శాశ్వత సభ్యునిగా, ఐసెట్, ఎడ్సెట్, ఎంసెట్ కో కన్వీనర్ గా, యుజిసి అటానమస్ కమిటీ ఎన్జీ కళాశాల సభ్యునిగా కొనసాగుతున్నారు. సామాజిక స్పృహ కలిగి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తూ, వ్యక్తిగత పరిచయాలను అనుసంధానం చేస్తూ, వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలకు చొరవ చూపి విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.
సంజీవిని ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం, కామినేని వైద్య కళాశాల మరియు బెటాలియన్ తో అవగాహన ఒప్పందాలు, వివిధ శాఖలకు బంగారు పథకాలు మరియు పీఠాల ఏర్పాటుకు విశేషంగా కృషి చేశారు. ఆది నుండి విధానపరమైన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ సర్వతో ముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న తమ సహాధ్యాపకుడి సేవలు గుర్తించి పూర్తిస్థాయి రిజిస్ట్రార్ గా నియమించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్లు డా ప్రేమ్సాగర్ అరుణప్రియ , డా మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, డా మిరియాల రమేష్, డా దోమల రమేష్ తదితర అధ్యాపకులు అధికారులు అభినందనలు తెలుపుతూ హాస్యం వ్యక్తం చేశారు .



## చిన్నారులను ఆశీర్వదించిన నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డి

నాంపల్లి, నవంబర్ 5 (జనం సాక్షి )
నాంపల్లి మండలంలోని ఉప్పరిగూడ కు చెందిన దోటీ అలివేలు–పరమేష్ యాదవ్ కూతురు పవిత్ర ,కుమారుడు విగ్నేష్ యాదవ్ లను నాంపల్లి మాజీ జెడ్పిటిసి ఏవీ రెడ్డి ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు , మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ రైతు కమిటీలను ఏర్పాటు చేయని

# బిఆర్ఎస్ పాలనలో నష్టాలే

## పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్



భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 5 (జనంసాక్షి):
ఆదర్శ రైతుల కమిటీలు ఏర్పాటు చేయక ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టం చేసిం దని, పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవి కుమార్ ఆరోపించారు.భువనగిరి పట్టణ , మండల ఆదర్శ రైతుల సమావేశం నిర్వహించారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ,కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శ రైతులతో కమిటీలు వేసింది అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది అని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను తీసివేసి ఎంతగానో నష్టం చేసిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆదర్శ రైతులను తీసుకుంటామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. అందుకు గాను ఆదర్శ రైతులను తీసుకొని రైతులకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఆదర్శ రైతులు కమిటీలు పనిచేస్తాయని ఆయన అన్నారు .రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొత్త ఆదర్శ రైతుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**భువనగిరి ఆదర్శ రైతు కమిటీ**

అధ్యక్షుడిగా మొలుగు లక్ష్మయ్య , ఉపాధ్యక్షురాలుగా ఒంగేటి నవనీత, ప్రధాన కార్యదర్శిగా కొండ సంధ్య, కార్యదర్శిగా మచ్చ భాస్కర్, కోశాధికారిగా కంచి లలిత, కార్యదర్శిగా బీస సంధ్య, కార్యవర్గ సభ్యులుగా రాంపల్లి చంద్రం, బండారు పోశయ్య, జానకిరామ్, గోపగోని మహేష్, మాటూర్ కృష్ణ,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మొలుగు లక్ష్మయ్య ను ,కమిటీ సభ్యులను, పిసిసి డిలీట్ తంగెనపల్లి రవికుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తుర్కపల్లి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

## బీర్లకువిజ్ఞప్తి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్

భువనగిరి కలెక్టరేట్,నవంబర్ 5 (జనం సాక్షి)
గిరిజనులు అత్యధికంగా ఉండే తుర్కపల్లి మండలం అభివృద్ధి కోసం, అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం హైదారాబాద్ లోని ,మినిస్టర్స్ క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక శాతం గిరిజన ప్రజలు జీవనం సాగించే ప్రాంతం తుర్కపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించి, తనతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ ఇతర నిధులను తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరుప్పల ఐలయ్య, దేవరుప్పల మల్లేశం,దానబోయిన మల్లేశం,జిట్ట కిషన్ యాదవ్, గాజె మల్లేశం,దానబోయిన నవీన్ తదితరులు ఉన్నారు

జనంసాక్షి

### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని

# ఎస్ టి ఓ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా




భద్రాచలం నవంబరు 05 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాడు భద్రాచలం సబ్ ట్రెజరీ అధికారి కార్యాలయం ఎదుట ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్ చల్లగుల్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన మెమోరాండమును ఏ టి ఓ విష్ణు రావు, ఎస్ టి ఓ టి సుభద్ర కు అందజేసి మెమోరాండంను ముఖ్య కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వముకి పంపించవలసినదిగా కోరారు.

ఈ ధర్నాను ఉద్దేశించి అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ కుబేరులో పెండింగులో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని. పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే పిఆర్సిని అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యు టేషన్ను కోర్టుకు పోయిన వారికే కాకుండా జనరలైజ్ చేసి కోర్టుకు పోని వారికి కూడా వర్తింపచేయాలన్నారు. కమ్యూటేషన్ వాల్యు ఆఫ్ పెన్షన్ ని 15 సంవత్సరాలు కాకుండా 12 సంవత్సరాలకు రీస్టోర్ చేయాలన్నారు. ఈ ధర్నాకు సౌహార్ద ప్రతినిధులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులు కొత్తగూడెం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు డెక్క నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూ రి బాలకృష్ణ, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ హాజరై సత్వరమే సమస్యలు పరిష్కరించాలన్నారు.



### వి.వి కృష్ణాపురం ఊర చెరువులో

# చేప పిల్లలు విడుదల

ముదిగొండ, నవంబర్ 5,(**జనంసాక్షి**): ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం ఊర చెరువులో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన 42వేల చేప పిల్లలను మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి విడుదల చేశారు.. ఈ సందర్భంగా మత్స్యకారులు ప్రభుత్వానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సునీత ఎల్జిబెత్,ఎంపిడిఓ శ్రీధర్ స్వామి ,యం.ఈ.ఓ రమణయ్య,ఆర్.ఐ ప్రసన్న కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెల అజయ్, బత్తిని పుల్లయ్య,జిల్లా మత్స్యకార అడహాక్ కమిటీ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు,మత్స్యకారులు బల్లి చిన్న వీరయ్య,పెద్ద వీరయ్య,కాకి జీవన్,సెక్రటరీ కొప్పెర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ హెపటైటిస్ -B-మిషన్ ను అందుబాటులో ఉంచాలి..

**ఎస్ఎఫ్ఐ -(డివైఎఫ్ఐ)-(కెవిపిఎస్) డిమాండ్**




మిర్యాలగూడ, నవంబర్ 05 (జనంసాక్షి) మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ కు కిడ్నీ సమస్యతో చికిత్స కొరకు వస్తున్న కిడ్నీ బాధితులకు డయాలసిస్ హెపటైటిస్ -B- మిషన్ అందుబాటులోకి తెచ్చి బాధితులకు చికిత్స చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ), కుల వ్యతిరేక పోరాట సమితి (కెవిపిఎస్) ఆధ్వర్యంలోమిర్యాలగూడ ఏరియా హాస్పిటల్స్ సూపరింటెంట్ గారికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం సంఘాల నాయకులు పరశు రాములు, కుర్ర సైదా నాయక్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు దామరచర్ల ప్రాంతంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పారిశ్రామిక ఇండస్ట్రీల వల్ల వచ్చే కాలుష్యం ద్వారా నీరు గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీ బాధితులు పెరిగిపోతున్నారని, కిడ్నీ సమస్యతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్- %బీ% మిషన్ లేకపోవడం వల్ల సరైన వైద్య సౌకర్యం కల్పించకుండా నల్గొండ, నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రులకు బాధితులను తరలించడం వలన బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు కొంతమంది బాధితులు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వైద్యరంగం బలోపేతమైతదని భావించిన పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డయాలసిస్ హెపటైటిస్-%బీ% మిషన్ ను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూ మాన్ నాయకులు వినయ్ వెంకటేష్ రవి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ వన సమారాధన ను విజయవంతం చేయండి



పెనుబల్లి, నవంబర్ 5(జనంసాక్షి ) పెనుబల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10 ఆదివారం గౌడ వనసమారాధన నిర్వహించడం జరుగుతుందని గౌడ సంఘం నాయకులు ఓ ప్రకటన లో తెలిపారు,దీంతో పాటు పెనుబల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని సత్తుపల్లి ఎమ్ ఎల్ ఏ డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ ఆవిష్కరణ చేస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న గౌడ బంధువులు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

## నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా నరేష్



నేరేడుచర్ల నవంబర్ 05 (జనంసాక్షి) నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా జంపాల నరేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి రవి నాయక్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో పశు వైద్య శాఖలో ప్రభుత్వ నియామకాల్లో నూతనంగా ఉద్యోగం సాధించిన నరేష్ నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా నియమితులైనారు.

## బిఆర్ఎస్ నాయకుడు తుమ్మల సత్తిరెడ్డి అంత్యక్రియలలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 5(జనం సాక్షి) బిఆర్ఎస్ నాయకుడు తుమ్మల సత్తిరెడ్డి అంత్యక్రియల లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని, నివాళులర్పించారు మంగళవారం జిల్లాలోని తుర్కపల్లి మండలం మంచిరోని మామిళ్ల లో అంత్యక్రియలు జరిగాయి.



**పులైల భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే**

తుర్కపల్లి మండల కేంద్రంలో



ఇటీవల మరణించిన పులైల భాస్కర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు , మాజీ ఎంపిటిసిలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్ , శాగర్ల పరమేష్ యాదవ్, గుంటి శ్రీశైలం యాదవ్, భాస్కర్ నాయక్ ,బబ్బూరి ఓంకార్ ,ఎండి యాకూబ్ ,మాదోత్ శ్రీనివాస్, ఒర్సు బిక్షపతి , గడ్డమీద యాదగిరి ,రాసాల ఐలేష్ యాదవ్, పులైల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు

- మయోపియా , హైపరోప్పియా యాస్టిగ్మాటిజం వంటి సమస్యలు..
- కంటి పరీక్షల వల్ల ప్రయోజనాలు, చూపు లోపాలు గుర్తించడం
- చిరుధాన్యాలు ఆకుకూరలు గుడ్లు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి..
- ఎక్కువ సమయం స్క్రీన్ గడపడం వల్ల అలసట డ్రై ఐ సమస్యలు..










మణుగూరు నవంబర్ 05 (జనం సాక్షి):
కాలం మారుతున్న కొద్ది ప్రతి ఒక్కరూ ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడపడం వల్ల కంటి అలసట లేదా డ్రై ఐ సమస్యలు వస్తున్నాయని నేత్రాలయ కమిటీ వైద్య నిపుణులు రమేష్ పేర్కొన్నారు. మంగళవారం అరుణోదయ పాఠశాలలో హాట్ ఫుల్ నెస్ కోఆర్డినేటర్ బి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని సుమారు 103 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కంటి పరీక్షలు ఎందుకు చేయించుకోవాలి మాకు వయసు అయిపోలేదు కదా అంటారు.ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే మన కంటి ఆరోగ్యం సరిగ్గా ఉండడం కేవలం మన కంటి చూపుకు మాత్రమే కాదు, మొత్తం ఆరోగ్యానికి కూడా సంబంధించిన విషయం. కంటి పరీక్షల ద్వారా పలు ఆరోగ్య సమస్యలను తేలికగా గుర్తించి ముందుగానే చికిత్స పొందవచ్చు.ఇవే కొన్ని ముఖ్యమైన కంటి పరీక్షల వల్ల ప్రయోజనాలు, చూపు లోపాలు గుర్తించడం బ్లైరిడ్ విజన్, మయోపియా (దూరం చూపు లోపం), హైపరోప్పియా (సన్నిహిత చూపు లోపం), యాస్టిగ్మాటిజం వంటి సమస్యలను గుర్తించి, అవసరమైన గ్లాసెస్ లేదా లెన్సెస్ ఇవ్వడానికి సహాయపడుతుంది. గ్లాకోమా, మక్యులర్ డిజెనరేషన్, కటారాక్ట్ వంటి కంటి వ్యాధులను ముందే తెలుసుకోవడం వల్ల తగిన చికిత్స చేసుకోవచ్చు. మొదటి దశల్లో గ్లాకోమా వంటి వ్యాధులు గుర్తిస్తే మరింత ప్రయోజనం ఉంటుంది. డయాబెటిస్ మరియు హైపర్ టెన్షన్ కంటి వెనుకభాగంలో ఉన్న రక్తనాళాల ద్వారా డయాబెటిక్ రెటినోపతి లేదా హైపర్ టెన్షన్ సంబంధిత సమస్యలను కూడా కంటి పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చనీ అన్నారు. ఏ విటమిన్ కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు గుడ్లు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు.
బాలకృష్ణ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి రోజుకు ఎనిమిది గంటలు నిద్ర అవసరం అంతకంటే తక్కువగా నిద్రపోవడం వల్లకంటి అలసట, శరీరంలో మార్పులు ఎక్కువ సమయం స్క్రీన్ ముందు గడపడం వల్ల కంటి అలసట లేదా డ్రై ఐ సమస్యలు వస్తాయి. కంటి పరీక్ష ద్వారా ఇవి సరిగ్గా నిర్ధారించుకోవచ్చు.మన కంటి బరువు సుమారుగా 8 గ్రాములుగా ఉంటుంది.కంటి తేలికపాటి కండరాలు రెండుసార్లు ఎక్కువగా పనిచేస్తాయి. సగటున మనం ప్రతి రోజూ 15,000 సార్లు కన్నులు మూసుకుంటాం. కంటి రెట్ట (రెటీనా) కూడా ఒక్కో వ్యక్తికి ఒక్కో విధంగా ఉంటుంది.కంటి రంగులు అనువంశికత కారణంగా జెనెటిక్ సమస్యలు కంటి రంగులో భిన్నత్వం తీసుకొస్తాయి.నవ్వడం లేదా దృష్టి పెట్టడం కంటే కన్ను తెరచి ఉంచడం చాలా కష్టం ఎందుకంటే కంటి కండరాలు సున్నితమైనవి, ఎక్కువ సమయం కంటికి విశ్రాంతి ఇవ్వాలి దీంతోపాటు యోగా చేయటం వల్ల ప్రశాంతత ఏకాగ్రత ఏర్పడుతుందన్నారు. చరవాణి, టెలివిజన్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలి. ఏదైనా జ్ఞాన సమపార్జన చేసుకోవాలంటే పుస్తక పఠనం తో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రోజు వ్యాయామం లేదా ఆటలాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవింద్, హార్ట్ ఫుల్ నెస్ కోఆర్డినేటర్ బి. బాలకృష్ణ కంటి వైద్యులు రమేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

## తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు డిమాండ్



టేకులపల్లి, అక్టోబర్ 5( జనం సాక్షి ):
ఎస్టీ వర్గీకరణ చేయాలని ఆగస్టు 1-2024న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, ఆ తీర్పును స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ ఏర్పాటు చేసి ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని తుడుం దెబ్బ జాతీయ, రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని, సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ టేకులపల్లి మండల మహాసభలు మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి దుగ్గారపు వీరభద్రం, ఇల్లందు మండల అధ్యక్షులు సువర్ణపాక రామారావు హాజరయ్యారు. ఈ మహాసభలో రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఆగస్టు ఒకటి 2024న, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్టీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్టి వర్గీకరణను జరపాలని ఆయన అన్నారు. ఈ ఎస్టీ వర్గీకరణ జనాభా ధమాషా ప్రకారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిషన్ను నియమించి,ఎస్టీ తెగలలో మొత్తం ఎన్ని తెగలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయ్ అభివృద్ధి చెందని తెగలు ఎన్ని ఉన్నాయని ఒక కమిషన్ రిపోర్ట్ తీసుకొని దాని ఆధారంగా ఎస్టీ వర్గీకరణ జరగాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా టేకులపల్లి మండలంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా తాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి పాయం శ్రీను, మండల ఉపాధ్యక్షులుగా గొగ్గల అశోక్, జోగ భరత్, బిజ్జా కిరణ్, సహాయ కార్యదర్శిగా మోకాళ్ళ సునీల్, కోశాధికారిగా జోగ వంశీ, ప్రచార కార్యదర్శులుగా నాగేంద్ర బీజ్జా శ్రీకాంత్,సలహాదారుగా మూతి వెంకన్న, మండల కార్యవర్గం మొత్తం 21 మందితో ఎన్నుకోవడం జరిగింది.



# యుటిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వేసి గెలిపించాలని ప్రచారం

భద్రాచలం, నవంబరు 05 (జనం సాక్షి)
వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల విద్యాసంస్థలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమై ఓటు నమోదు చేసుకోని మొదటి (1) ప్రాధాన్యత ఓటు టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీఅలుగుబెల్లి నర్సిరెడ్డికి వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు ఎం రమేష్ చంద్, మండల నాయకులు కే సైదులు, గురుకుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ భూమిని నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలి

- కాంగ్రెస్ నాయకులు బాణావత్ కాంతారావు



కోదాడ,జనంసాక్షి:
అనంతగిరి మండలం అజ్మీర తండ గ్రామంలో సర్వేనెంబర్ 50 నందు గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకి గురైందని కబ్జా దారు నుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ గ్రామ నిరుపేద గిరిజనులకు పంపిణీ చేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాణావత్ కాంతారావు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి వినతిపత్రం అందజేశారు..




# టీపీటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

ఆళ్లపల్లి నవంబర్ 05( జనంసాక్షి)
టీపీటీఎఫ్ నూతన మండల కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా బానోత్ బొజ్యా, ఈసం ముత్తయ్య ని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జోగ రాంబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమము లో ఉపాధ్యాయ దర్శి సంపాద కులు, యం. రామాచారి, జోగ. ఎఫ్ ఉపాధ్యక్షులు, బాలు టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి, గుమ్మడి సమయ్య, రాష్ట్ర కౌన్సిలర్, చాట్ల శ్రీను వాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గిరిజన గ్రామాల్లో కరెంటు సౌకర్యం కల్పించాలి

### ఐటీడీఏ పీవో బి. రాహుల్

భద్రాచలం నవంబర్ 5, (జనంసాక్షి) :
మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం కల్పిస్తే రెండు పంటలు పండించుకొని జీవనాధారం పెంపొందించుకుంటారని అందుకు అటవీ, విద్యుత్ శాఖ అధికారులు కరెంటు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఫారెస్ట్, విద్యుత్ అధికారులతో కరెంటు సౌకర్యం కల్పించడానికి చేపట్టవలసిన కార్యాచరణ గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ, ఫారెస్ట్ శాఖ వారు సంయుక్తంగా వారి పంట పొలాల్లోనే రైతుల సమక్షంలో జాయింట్ సర్వే చేసి ఎవరికి ఇబ్బందులు కలగకుండా గిరిజన రైతులకు కరెంటు సౌకర్యం కల్పిస్తే సమస్య అనేది ఉండదని, అందుకు సర్వే సమయంలో తప్పనిసరిగా నిష్ణాతులైన ఫారెస్ట్ సిబ్బందిని, విద్యుత్ శాఖ సిబ్బందిని పంపించి పగడ్బందీగా సర్వే జరిపించాలని అన్నారు. అలాగే గిరిజన గ్రామాలలో టూరిజం డెవలప్మెంట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తున్నందున సంబంధిత ఫారెస్ట్ అధికారులు సహకారం అందిస్తే తప్పనిసరిగా టూరిజం అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేద్దామని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, సంబంధిత ఎఫ్ ఆర్వోలు,డీఎఫ్వోలు విద్యుత్శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఇల్లందు డిఎస్పి చంద్రబాను

ఇల్లందు, నవంబర్06(జనంసాక్షి):
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను .మంగళవారం ఉదయం తెల్లవారుజామున పట్టణంలోని స్టేషన్ బస్తీ,బోరింగ్ తండా,లో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు డీఎస్పీ చంద్రభాను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఫేస్ బుక్,ట్విట్టర్,మెసేజ్,మెయిల్స్,తిరిగి సమాధానం ఇవ్వద్దని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.గంజాయి,గుట్కా, మత్తు పదార్థాలు జోలికి పోవద్దని యువత పెడదారిన పడవద్దని చెప్పారు.ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ లేకుండా ఎవరు ప్రయాణం చేయెద్దని ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబం రోడ్డున పడుతుందని జీవనోపాధి కోల్పోతారని మాట్లాడడం జరిగింది.ఎవరైనా గంజాయి సేవించిన,విక్రయించిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని సమాచారమిచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని వారికి తగిన బహుమతి ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సైలు నాగుల్ మీరా, సందీప్,సూర్య,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదుకోండి ప్లీజ్..

### మెరుగైన వైద్యం కోసం దాతల వైపు చూపు...

భద్రాచలం నవంబర్ 5 (జనంసాక్షి):
తూరుబాక గ్రామానికి చెందిన వాంకుడోత్ వంశీ (19) , స్కిన్ డామేజ్ అవ్వడంతో ఇంటర్నల్ బ్లీడింగ్ జరిగింది. దీంతో వంశీ ఆరోగ్య పరిస్థితి క్షీణించి, ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడు. వంశీకి చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. తల్లి కూలీ పని చేస్తుంది. రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం కావడంతో, మాతృ హృదయం తల్లడిల్లుతోంది. కుటుంబానికి ఆసరాగా ఉండాల్సిన కొడుకు ఆసుపత్రిలో దీన స్థితిలో ఉండడంతో దాతల సహకారం కోసం ఎదురు చూస్తోంది. అతనికి ఎవరైనా సహాయం చేయాలనుకుంటే ఫోన్ పే నెంబర్ 9866830401 కి చేయాలని అర్థిస్తుంది.

## పంచాయతీ కార్మికుల కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

### ◆ సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్

భద్రాచలం, నవంబర్ 5 (జనం సాక్షి) :
గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 12వ న జరిగే కలెక్టరేట్ ధర్నా లో ప్రతి పంచాయతీ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాపుల రవి అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ... గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా వాయిదా వేయగా నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానంగా కార్మికులు కనీస వేతనం రూ.26వేలు అమలు కావటం లేదని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం అందరికీ కల్పించబడటం లేదని అర్హులైన వారిని పర్మినెంట్ చేస్తామని పని భద్రత కల్పిస్తామని పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు సస్పెండ్

ములకలపల్లి, నవంబర్ 5 జనంసాక్షి:
అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండల బీఆర్ఎస్వీ అధ్యక్షునిగా పనిచేస్తున్న గుంట్రు కృష్ణను సస్పెండ్ చేయడంతో పాటు బీఆర్ఎస్వి మండల విభాగాన్ని రద్దు చేస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా పార్టీ పట్ల బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు గుంట్రు కృష్ణ పనితీరు బాగాలేదని, పార్టీకి నష్టం చేకూర్చేలా ఉండటంతో పార్టీలో పదిమంది లేరు అంటూ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా, పార్టీ ప్రతిష్టను దిగజార్చేలా సోషల్మీడియాలో పోస్టులు పెడుతున్నట్లు వివరించారు. అధికార పార్టీ నాయకులకు టచ్లో ఉంటూ కార్యకర్తల్లో చీలకలు తెచ్చేలా పోస్టులు పెడుతున్న విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా బీఆర్ఎస్వి మండల నాయకత్వాన్ని రద్దుచేసి పార్టీ నుంచి గుంట్రు కృష్ణను సస్పెండ్ చేయాలని ఆదేశించడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు మోరంపూడి తెలిపారు.



## కుల సర్వే శిక్షణ ఏన్యుమేటర్లకు కిట్లు పంపిణీ

పాలక వీడు (జనంసాక్షి):
మండల స్థాయి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే శిక్షణ కార్యక్రమం మరియు ఏన్యుమేటర్ లకు కిట్ల పంపిణి కార్యక్రమం మండల రెవెన్యూ అధికారి పోలే.కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు సమగ్రంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలని, జిల్లా స్థాయిలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా తయారుచేసి ప్రణాళికలను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ షేక్ యూసుఫ్, కొండా.బాలకృష్ణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి మాతృభాష - గోర్ బాలి

ఇల్లందు, నవంబర్06(జనంసాక్షి):



రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేలో భాగంగా లంబాడీల మాతృభాష అయిన గోర్ బాలి నీ భారత రాజ్యాంగం 8వ షెడ్యూల్ చేర్చాలని అదేవిధంగా భారతదేశంలో 18 కోట్ల మంది మాట్లాడే గోర్ బాలిని వారి యొక్క స్థితిగతులను సంస్కృతి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకొని జాతీయ భాషగా గుర్తించాలని ఇల్లందు నియోజకవర్గ సేవాలాల్ సేన యువజన అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు లంబాడీల గోర్ బాలి ఈనెల 6 నుండి 26 వరకు నిర్వహిస్తున్న సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా కుల గణన ఇంటింటి సర్వేలో భాగంగా అప్లికేషన్ ఫామ్ లో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష లంబాడి పక్కన గోర్ బాలి అని నమోదు చేసుకోవాలని ప్రతి ఒక్క బంజారా సోదరి సోదరులకు విజ్ఞప్తి చేశారు.

## కాచనపల్లిలో అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి



టేకులపల్లి, అక్టోబర్ 5 (జనం సాక్షి):
సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉద్యమంలో అనేక మంది ప్రాణ త్యాగాలు చేసి అమరులయ్యారని, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు హర్జ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.మండలప్రజా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ చింతా లక్ష్మి, బేతంపూడి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నోముల పరుశు రాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు నంబూరి సీతారామారావు, ఆయన సతీమణి పిఓడబ్ల్యు నాయకురాలు సుసేన 80 సంవత్సరాల సీనియర్ గిరిజన నాయకుడు కోటన్నలను పట్టుకొని చిత్రహింసల పాలు చేసి కాల్చి చంపేసి ఎన్కౌంటర్ కథ అల్లారని వారు అన్నారు. ఈనెల 8వ తారీఖున కాచనపల్లిలో కాచనపల్లి అమరవీరుల బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నందున, ఈ బహిరంగ సభకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెట్రాంచలక,తుమ్మల చలక, బేతంపూడి గ్రామాలలో జరిగిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గుగులోతు రామచందర్,గుగులోతు చంధ్య, ఆంగోత్ బాలు, చింతా లాలమ్మ, ఈసం రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
డిసెంబర్ 26న సీపీఐ శత వార్షికోత్సవంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించే వేడుకలను ఏడాది పాటు ఊరు వాడ ఏకమై ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్ లో జరిగిన ఆ పార్టీ జిల్లా సమితి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జిల్లాలో సిపిఐని విస్తృతపరచడం కోసం పార్టీ శ్రేణులు విశేషంగా కృషి చేయాలని, జిల్లాలో పార్టీ లేని గ్రామాలలో ప్రజా సంఘాలను నిర్మించడం ద్వారా పార్టీని విస్తృతపరచవచ్చని అన్నారు.నవంబర్ 7 నుంచి డిసెంబర్ 26 వరకు పార్టీ ప్రజా సంఘాల సభ్యత్వం పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖ మహాసభలు పూర్తి చేయాలని వాటితో పార్టీ ప్రజాసంఘాల గ్రామ మండల జిల్లా మహాసభలు పూర్తి చేసి పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచాలని కోరారు.డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ శత వార్షికోత్సవ వేడుకల ప్రారంభ బహిరంగసభ జరుగుతుందని, ఆ తరువాత ఏడాది పాటు దేశ వ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలు విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరంతో పాటు జనసేవాదళ్ శిక్షణ ఏర్పాటు చేయనున్నామని, జిల్లా స్థాయి యువజన సమాఖ్య సదస్సు చిలుకూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు.పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



గత కార్యకలాపాల సమీక్ష, భవిష్యత్తు కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు.సమావేశానికి యల్లంల యాదగిరి అధ్యక్షత వహించగాజిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, ఉస్తేల నారాయణరెడ్డి, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, గుండు వెంకటేశ్వర్లు, ఎస్ కె లతీఫ్,దేవరం మల్లీశ్వరి ఉప్పతల కోటమ్మ,ఎస్ కె సాహెబ్ అలీ,యల్లావుల రమేష్, చిలకరాజు శ్రీను, దొడ్డ వెంకటయ్య, రెమిడాల రాజు, ముళ్ళ జానయ్య, అమరారపు పున్నయ్య,చింతిరాల రవి,సారెడ్డి పాపిరెడ్డి పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో కాటాలు ప్రారంభిస్తాం

కల్లూరు నవంబర్ 05(జనం సాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు చేపడతామని ధాన్యం సేకరణ రాష్ట్ర అబ్జర్వర్ సురేందర్ మోహన్ అన్నారు. మేజర్ పంచాయతీ
పరిధిలోని గోపాలదేవబోయినపల్లిలో కల్లూరుసొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం లోని తేమ శాతాన్ని అదేవిధంగా గింజ పరిమాణం కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులు రోజు వర్షాలు వస్తున్నాయి ధాన్యం ఎప్పుడు కొంటారు ఎప్పుడు కాటాలేస్తారు అని అబ్జర్వర్ దృష్టి తీసుకుపోయారు. దానికి ఆయన స్పందిస్తూ మిల్లులు కేటాయించడం జరిగిందని గన్ని సంచులు కేంద్రాలకు వచ్చాయని మరో రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో కాటాలు వేస్తారని రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జే సీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్, సివిల్ సప్లై డి ఎం శ్రీలత, డీఎస్ఓ చందన్, డి ఎల్ వో గంగాధర్ రావు, తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి ఎం రూప, సొసైటీ సీఈఓ బీరవల్లి శ్రీనివాసరావు, ఏపీఎం వెంకట్రామారావు, ఎంపీఈఓ సురేష్, ఏ ఈ ఓ దీపిక, పలువురురైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూత నివ్వటం అభినందనీయం

## ఎంఈఓ పత్తిపాటి నివేదిత

కల్లూరు నవంబర్ 05(జనం సాక్షి)
ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు చదువుకుంటుంటే వారి అవసరాలను గుర్తించి వారికి చేయూతనిస్తూన్న తోపుడు బండి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 50, వేల రూపాయలవిలువ గల బూట్లు సాక్స్ లు 106 మంది విద్యార్థులకు పంపిణీ కార్యక్రమాన్ని , కాంప్లెక్స్ హెచ్ఎం పొదిలి పద్మ తో కలిసి ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో పలు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ మెటీరియల్స్ ఆ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేస్తూ నిరుపేద విద్యార్థుల దృష్టి చదువు వైపు మళ్లించేందుకు తోపుడు బండి ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఎస్కే సాధిక్ అలీ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పేద విద్యార్థుల చదువులో పోటీపడి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా సాధిక్ అలీ తోడ్పడుతున్నారని అన్నారు. తోపుడు బండి సంస్థ చైర్మన్ సాధిక్ అలీ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు స్కూలుకు పంపించి బాగా చదువుకునేందుకు తోడ్పడాలని కోరారు. చదువుకునే విద్యార్థులకు ఎంతైనా సహాయం చేయటానికి తాను



ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటానని అన్నారు. విద్యార్థులకు విందు భోజనం కూడా తోపుడు వెండి వారే ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసిరెడ్డి నాగ పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరక రామారావు మామిడాల వెంకటేశ్వరరావు,కోటేరు రమాదేవి, చల్లఅనిత,ఐలూరి పని శంకర్ రెడ్డి,అలాగే పాఠశాల ఎం .డి .ఎం .బృందం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు..సీపీఎం

ఖమ్మం రూరల్, నవంబర్ 05:(జనం సాక్షి )
అమరాల స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అన్నారు.మండలంలోని ఎం.వెంకటాయపాలెం లో అమరజీవి గంగవరపు శ్రీనివాసరావు 77వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంగవరం శ్రీనివాసరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సీపీఎం మండల నాయకుడు వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రసాద్ మాట్లాడారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుడు గంగవరం శ్రీనివాసరావు అన్నారు.ధనవంతుల కుటుంబంలో పుట్టి,అనునిత్యం ప్రజల అభ్యున్నతి కోసం ఆలోచించిన మహనీయుడు అన్నారు. గ్రామంలోని దళితులకు, అట్టడుగు వర్గాలకు భూములు పంచిన యోధుడు శ్రీనివాసరావు అన్నారు.ప్రజా సమస్యలను ఎజెండగా చేసుకుని,శ్రీనివాసరావు ఆదర్శంగా తీసుకొని ఉద్యమాలు చేయాలని సూచించారు ఈ సభలో సీపీఎం నాయకులు యండపల్లి వెంకట రామయ్య,చావా నాగేశ్వరరావు, పాపిట్ల సత్యనారాయణ,జక్కంపూడి నాగేశ్వరరావు,మునిగంటి వెంకటేశ్వర్లు,కొట్టే రామయ్య,వేగినాటి విజయకుమార్,నిదిగొండ వెంకటేశ్వర్లు,మునిగంటి యాదగిరి,మల్లికార్జున్,చాపల వెంకటేష్,తేనె సూరిబాబు, రామగిరి నాగరాజు, వడ్లమూడి మల్లయ్య,రవి,ఏపూరి వర కుమార్,నంద్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం అమలుకు గ్రామస్తుల ప్రతిజ్ఞ

### మద్యం వద్దంటూ ఊరు కదిలింది

### బోరింగ్ తండా లో మద్యపాన నిషేధం పై అఖిలపక్ష సమావేశం

### మద్యం తాగవద్దు అమ్మ వద్దంటూ

ఆత్మకూర్ ఎస్ నవంబర్ 05(జనం సాక్షి)
ప్రశాంతమైన తండాలలో మద్యం మహమ్మారి ప్రజల ఆరోగ్యంతో చెల గాటం ఆడుతూ ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తుందని అందుకే మా గ్రామాల్లో మద్యం నిషేధించాలంటూ పల్లెలు నిద్రలేచి ప్రతిజ్ఞలు చేసు కున్నాయి. ఆత్మకూరు మండలంలోని బోరింగ్ తండ లో మంగళ వారం సంపూర్ణ మద్యపాన నిషేధం చేపట్టాలంటే వందలాదిమంది సమావేశం ఏర్పాటు చేసుకొని తీర్మానాలు ప్రతిజ్ఞలు చేసుకున్నారు. గ్రామంలో మద్యం దుకాణాలు వెంటనే మూసివేయాలని ర్యాలీ నిర్వహించారు. అఖిలపక్షాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇకనుండి గ్రామంలో ఎప్పుడు మద్యం అమ్ముటకాని తాగడం కానీ చేయరాదు అంటూ ప్రతిజ్ఞ చేశారు. బోరింగ్ తండాలో మద్య విక్రయించిన తాగిన జరిమానాలు విధించబడతాయని తీర్మానాలు చేసుకున్నారు. గ్రామాల్లో మద్య నిషేధం చేసుకోవడం సంతోషకరమైన శాంతియుతంగా ఉద్యమాలు చేసుకొని గ్రామాల అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. కిరాణా షాపులు మరే



విధమైన ప్రాంతాల్లో గుట్కా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన సేవించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని యువకులు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీల కుల సంఘాల,యువజన సంఘాల నుంచి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని కొనసాగించాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమ%శీ%లో గుగులోతు గణేష్,చాంప్లా,కుమార్, సురేందర్, శ్రీనివాస్,శేఖర్, వీరన్న, ప్రేమ్ కుమార్,నందు పార్వతి,పద్మ,బుజ్జి, చంద్రకళ,కల్పన,మంజుల మండల జేఏసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జె.సి.ఎస్. 50వ వర్ధంతి సభ..




**అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకున్న విప్లవ యువ కిశోరం జంపాల చంద్రశేఖర్ ప్రసాద్**

**సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడారు..**

**పి.వై. ఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ**

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 05(జనం సాక్షి): ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్, విప్లవ విద్యార్థి నేత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ని ఎమర్జెన్సీ పేరుతో ఇల్లందు ప్రాంతం చీకటి గండ్ల అడవిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా కాల్చి చంపిందనీ పి.వై. ఎల్. పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశముఖి గ్రామంలో గురుకుల పాఠశాలలో మంగళవారం నాడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ జార్జిరెడ్డి ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాల్లో ముందు కొచ్చిన జంపాల ప్రసాదు రాష్ట్ర వ్యాప్తంగా పి.డి.ఎస్.యూ.ని పునర్నిర్మించాడని, మొదటి మహాసభను ఎమర్జెన్సీ కాలంలోనే ఘనంగా నిర్వహించి, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థులను విద్యార్థి సంఘంగా మార్చి రాష్ట్రం నలువైపులా పి.డి.ఎస్.యూ.ని విస్తరించేలా చేశాడని, 50 ఏళ్లుగా పి.డి.ఎస్.యూ. తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారం అదే విదంగా సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతుందనీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యార్థులను పట్టించుకోకుండా వోట్ బ్యాంక్ రాజకీయాలు చేస్తుందని, విద్యార్థులకు ఓట్లు లేవనే తమ హామీల్లో విద్యారంగానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదనీ, విద్యార్థులు చదువుతూనే తమ హక్కుల కోసం పోరాడాలని, విద్యార్థుల పాత్ర లేని ఏ పోరాటం లేదనీ, ఏ పోరాటమైనా విద్యార్థులతోనే విజయవంతమైందని అన్నారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్ షిప్స్ రాక కాలేజీలు మూసేసే స్థితికి విద్య వ్యవస్థ మారిందనీ, డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు బకాయిలు విడుదల చేయాలని రోడ్ల మీదకి వచ్చిన దుస్థితిలోకి రాష్ట్రం నెట్టివేయబడిందని, ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో జంపాల స్పూర్తితో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగభూషనాచారి, లెక్టరర్స్ శ్రీనివాస్, వసంత, వెంకటేష్, విద్యార్థులు లోకేష్, స్వామి, విష్ణు, కె.మోహన్ రెడ్డి, శివకుమార్, ఏసునూరి బుచ్చయ్య, శ్రీకాంత్, మచ్చగిరి, అక్రం, సురేష్, సీరసాయి, పి.సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం రాత్రి హైదరాబాదులోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని అన్నారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నాయకుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని ఆకాశమంత ఎత్తుకు విగ్రహాలు నెలకొల్పు తుండగా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం మూసి నదిని ప్రక్షాళన చేసి ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన శుభ సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం అవమానకరమని అన్నారు.ఇలాంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొండ శ్రీనివాసరావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతునూరి బిక్షం, కోటగిరి శ్రీనివాస్, ఉప్పలంచు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బోల్ల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మున్సిపల్ సమావేశం మందిరంలో ఎన్యూమరేటర్ల కు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్ కు సరైన సమాచారం అందించి, పట్టణభివృద్ధికి సహకరించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. కుటుంబ గణన కూడా పట్టణంలో పూర్తి అయిందన్నారు. ఇప్పటికి గృహాలకు స్టిక్కరింగ్ తో పాటుగా గృహ యజమానుల పేర్లు కూడా నమోదు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.సర్వేకు తమ ఇళ్ల వద్దకు రాకుంటే సమాచారం ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యుల సర్వే ఈనెల 9న ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. 285 ఎన్యూమరేషన్ బ్లాక్ లకు గాను 260 మంది ఎన్యూమరేటర్లు, 30మంది సూపర్వైజర్ లు విధుల్లో ఉండి 39800 గృహాలను సర్వే చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ కిరణ్, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ రెడ్డి, వార్డు అధికారులు మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నికైన మాలోత్ వినోద్ నాయక్



మిర్యాలగూడ, నవంబర్ 05(జనం సాక్షి). దామరచర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల 8వ మహాసభలు సోమవారం నాడు ఎర్రనాయక్,దయానంద్, కాజా మొహిద్దిన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అన్ని గ్రామాల నుండి సుమారు 100 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు ఈ మహాసభలో విద్యావంతుడు, యువకుడు ప్రజా సమస్యలను అధికారులను దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు చొరవ తీసుకొని పనిచేస్తారని రెండవసారి కామ్రేడ్ మాలోతూ వినోద్ నాయక్ ను 8వ మహాసభ ఏకగ్రీవంగా పార్టీ మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు 15 మంది మండల కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో 35 గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను గుర్తించి ఆసమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు రాజిలేని పోరాటం చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ ను పలువురు అభినందించారు...



# ఈ నెల 17న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర సెకండ్ ఏఎన్ఎం ల మహాసభను విజయవంతం చేయండి..

ఆత్మకూరు (యస్ )జనం సాక్షి

ఈ నెల 17న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర సెకండ్ ఏఎన్ఎంల మహాసభ ను విజయవంతం చేయాలని ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్ సి లో డాక్టర్ మౌనికచే గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంల అందరినీ రెగ్యులర్ చేయాలని, 100% గ్రాస్ శాలరీని అమలు చేయాలని,పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ లతో పాటు పదిలక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ని ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, పిహెచ్ సి లో 2500 జనాభా, యూపీహెచ్ సి లో 5000 జనాభా చొప్పున ఒక సబ్ సెంటర్ ఉండేలా చూడాలని, దురదృష్టశాత్తు 2ఏఎన్ఎం మరణిస్తే వారి కుటుంబలలో ఒకరికి కారుణ్య నియామకం కింద కనీసం కాంట్రాక్టు బేసిక్ లోనైనా ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ శాసనసభ పక్ష నేత, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, విశిష్ట అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్,ఆత్మీయ అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ, టీజీ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం అధ్యక్షులు పానుగంటి పర్వతాలు హాజరుకానున్నారు. కాబట్టి సెకండ్ ఏఎన్ఎంలు అధిక సంఖ్యలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల 2%అ౹ ాాచీవీ% లు సల్వాది నిర్మల, వెంకటరమణ, రేణుక, రాములమ్మ, సంధ్య, అన్నపూర్ణ,ధనమ్మ, నాగమణి తదితరులు కోరారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై నిరసన

వేములపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి)

మిర్యాలగూడ నిర్వహించిన బీసీ రాజకీయ చైతన్య సదస్సులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులపై శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వేములపల్లి మండల కాంగ్రెస్ నాయకులుతీవ్రంగా ఖండించారు. మంగళవారం వేములపల్లి మండల మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలకు నిరసనగా మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్ లు మాట్లాడుతూ బీసీల ఐక్యత, హక్కుల సాధన కోసం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను లక్ష్యంగా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. శాసనమండలి సభ్యుడుగా ఉన్నటువంటి మల్లన్న సొంత పార్టీ నాయకులపై మాట్లాడిన తీరుపై మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ బిఫామ్ పై నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల స్థానం ఎమ్మెల్సీగా గెలిచి, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ముఖ్యమంత్రి, తో పాటు మంత్రులు,ఎమ్మెల్యే లను




తిట్టడమే లక్ష్యంగా బీసీగర్జన సభలో అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తీన్మార్ మల్లన్నకు బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే ఎమ్మెల్సీ స్థానానికి రాజీనామా చేసి బీసీ వాదాన్ని నెత్తిన ఎత్తుకోవాలని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో మంగపురం మాజీ సర్పంచ్ సక్కని సత్యం, శెట్టిపాలెం గ్రామశాఖఅధ్యక్షుడు పల్లా వెంకన్న, నాయకులు బొంగర్ల వినోద్, సందీప్, పల్లా అశోక్, తండు కోటయ్య, జడ అంజి, చిర్ర క్రాంతి,బొంత పుల్లయ్య, గంగాధర్, రవి,పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు..

మిర్యాలగూడ, నవంబర్ 05 (జనం సాక్షి)

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు పట్టణంలో మౌన ప్రదర్శన చేశారు. ప్రధాన వీదుల నుంచి ర్యాలీ తీసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. బీసీ గర్జన సభలో సీఎం,మంత్రులు,ఎమ్మెల్యేలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తూ సొంత పార్టీ వారి మీదే అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి మల్లన్న పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఎన్నికల హామీ మేరకు అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలి

**కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాలభైరవ**

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 5 (జనం సాక్షి)

ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ మేరకు అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజు కాలభైరవ డిమాండ్ చేశారు. మంగళవారం తుర్కపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భాస్కర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.

జిల్లా వ్యాప్తంగా రైతుల వడ్లు కొనుగోలు ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలన్నారు.,ఓకే సారి రెండు లక్షల రూపాయలు రుణామాఫీ చెయ్యాలని,రైతు కూలీలకు 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మండల అధ్యక్షుడు సట్రు నాయక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పై ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి..

**మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 5 (జనం సాక్షి):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన గత పది నెలల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలవాటేనని ఆయనలాగే అందరూ ఉంటారని అనుకోవడం ఆయన పొరపాటు అని అన్నారు. ఇటీవల కేటీఆర్ బావమరిది గృహప్రవేశం పార్టీ చేసుకుంటే ఆ పార్టీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విషయం చిమ్మిందని మండిపడ్డారు. తన సొంత గ్రామమైన పారుపల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గృహం నిర్మిస్తుంటే జీర్ణించుకోలేని రేవంత్ ప్రభుత్వం తనకు పోలీసులతో నోటీసులు ఇప్పించిందని చెప్పారు.




ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పరిపాలించే చేతకాక పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేదు, పాదయాత్రలు అంటూ, మూసి సుందరీకరణ అంటూ ఫోజులిస్తున్నారని ఎద్దేవా చేశారు. అన్నదాతలు ఆగం అవుతుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్కడ ఉండో తెలియని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. జిల్లాలో పాలన పడకేసిందని, బిఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే మసైపోతావని ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, భువనగిరి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఓం ప్రకాష్, కుతాడి సురేష్, వల్లపు విజయ్, గాజుల నవీన్ గౌడ్, అశోక్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : డివిఎస్.ఫణి కుమార్

నిడమనూరు (జనం సాక్షి)

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫణి కుమార్ అన్నారు.

నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా నిడమానూరు మండల కేంద్రము లోని ఆదర్శ పాఠశాల లోనీ ఉపాధ్యాయులను ఆయన మంగళవారం ఆత్మీయంగా కలిశారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు టిఎస్ నిబద్ధతతో కృషి చేస్తుందన్నారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు పదకొండు సంవత్సరాలుగా బదిలీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి గత అక్టోబర్ నెలలో బదిలీలు జరిగే విధంగా పిఆర్టియు టిఎస్ తీవ్రంగా కృషి చేసిందని ఆయన అన్నారు.ఇంకా అతి త్వరలో ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు 010 ద్వారా వేతనాలు పొందే విధంగా ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు వచ్చే విధంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు టిఎస్ అని ఆయన అన్నారు.ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం ద్వారా పిఆర్టియు కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం



ముందంజలో ఉంటుందన్నారు. పిఆర్టియు టిఎస్ ను రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ నిడమానూరు మండల అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మంత్రాల సురేందర్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, జిల్లా పిఆర్టియు టిఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కో ఆర్డినేటర్ అద్దంకి సునీల్ కుమార్, గాదె వెంకటరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరందాసు సత్తయ్య, మందా సైదులు రావు గౌతమ్,అమ్మిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ సలీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిన ట్రాన్స్ఫార్మర్

పి.ఏ.పల్లి,నవంబర్ 5 (జనంసాక్షి)

పి.ఏ.పల్లి మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీ యందు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుంది.మిషన్ భగీరథ ట్యాంకుల పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిన కూడా విద్యుత్ అధికారులు కనీసం ఆ మొక్కలను తొలగించకుండా ఉండకపోవడంతో కరెంటు ఎప్పుడు పోతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఆ పిచ్చి మొక్కలు తొలగించి కరెంటు సజావుగా సాగేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆర్మ్యూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

**పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి: జిల్లా ఎస్పీ**



**నల్గొండటౌన్,నవంబర్ 05(జనంసాక్షి)**

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్యూడ్ రిజర్వ్డ్ విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సంతోష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణంలో కంపచెట్ల తొలగింపు

హుజూర్ నగర్ రూరల్ , నవంబర్ 5 (జనంసాక్షి):

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ రామాంజనేయ ఆలయ ప్రాంగణంలో కంప చెట్లు పెరిగి ఆలయానికి వెళ్లడానికి భక్తులకు ఇబ్బందిగా ఉండడంతో కమిటీ సభ్యులకు తెలియజేయగా మాడుగుల పరశురాం చొరవ తీసుకొని చెట్లను తొలగింప చేశాడు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వెళ్లేదారిలో కంపచెట్ల మధ్యలో డ్రైనేజీ కాలువ పక్కకు మళ్లించి నా సొంత ఖర్చులతో చేయిస్తాను అని చెప్పటం వారికి ఇచ్చిన మాట ప్రకారం నా సొంత ఖర్చులతో ఆ గ్రౌండ్ ను జెసిపి తో చదును చేసి శుభ్రం చేయిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిగడ కోటయ్య, ఆవుల సైదులు, చిమట సైదులు, తుమ్మల మట్టపల్లి, గురవయ్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



